715) శంకరాభరణం

ప॥ ఆతడె సకలము అని భావింపుచు। నీతితో నడవక నిలుకడ యేది॥

చ॥ యెందును జూచిన యీశ్వరుడుండగ। విందుల మనసుకు వెలితేది।
సందడించేహరిచైతన్య మిదివో। కందువలిక వెదకగ నేది॥

చ॥ అంతరాత్ముడై హరి పొడచూపగ। పంతపుకర్మపుభయ మేది।
సంతత మాతడే స్వతంత్రుడిదివో। కొంత గొంత మరి కోరేది లేదు॥

చ॥ శ్రీవెంకటపతి జీవుని నేలగ। యీవల సందేహ మిక నేది।
భావం బీతడు ప్రపంచ మీతడు। వేవేలుగ మరి వెదకెడిదేది॥